ఇటు చదువు.. అటు ఆరోగ్యం..

- జగన్ ప్రభుత్వం చర్యలు
- బడిలోనే బలమైన ఆహారం
- రాగిజావ పంపిణీపై హర్షం

బిక్కవోలు: విద్యార్థులకు పోషకాహారం అందించడంతో పాటు డ్రాప్ అవుట్స్ తగ్గించడం కోసం ప్రభుత్వం వారికి పాఠశాలలోనే రుచికరమైన పౌష్టికాహారాన్ని మధ్యాహ్న భోజనంలో అందజేస్తోంది. రోజువారీ అందిస్తున్న మెనూతో పాటు పిల్లల్లో పౌష్టికాహారం లోపాన్ని నివారించడానికి వారంలో ఐదు రోజులు గుడ్డు, మూడు రోజులు బెల్లం చిక్కీ ఇస్తున్నారు. ఇంకా ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి గత నెల 21వ తేదీ నుంచి రాగిజావ పంపిణీ చేస్తోంది. బెల్లం చిక్కీ ఇవ్వని రోజుల్లో తగినంత ఐరన్, క్యాల్షియం అందించేందుకు రాగిజావ ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించారు.


కొంకుదురు ఉన్నత పాఠశాల వద్ద రాగిజావ తాగుతున్న విద్యార్థులు

20 వేల మంది విద్యార్థులు

నియోజకవర్గంలోని అనపర్తి, బిక్కవోలు, రంగంపేట, పెదపూడి మండలంలోని 192 పాఠశాలల్లో 20 వేల మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. ప్రస్తుతం వారంలో మూడు రోజుల పాటు చిక్కీ అందిస్తున్నారు. మిగిలిన మంగళ, గురు, శనివారాల్లో రాగి జావ పంపిణీ చేస్తున్నారు. దీంతో వారమంతా బడిలో బలవర్ధక ఆహారం విద్యార్థులకు అందుతోంది.

పోషకాలు అధికం

తక్కువ సమయంలో తయారు చేసుకునే రాగిజావలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మండుతున్న ఎండల నుంచి ఉపశమనం కోసం రాగిజావ తాగేందుకు ఇక్కడి ప్రజలు ఇష్టపడతారు. టీ, కాఫీలకు బదులుగా నేటికీ రాగిజావ తాగుతున్నారు. రోజువారీ ఆహారంలో తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. మధుమేహం, బీపీ సమస్యలను నుంచి ఉపశమనం పొందవచ్చు. జీర్ణశక్తిని పెంపొందించి, స్థూలకాయాన్ని నివారిస్తుంది. రోజూ రాగిజావ తాగినా, రాగిముద్ద తిన్నా ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని వైద్యులు చెబుతున్నారు.

రుచిగా ఉంది


పాఠశాలలో జగనన్న గోరుముద్ద కింద ఆరోగ్యకర ఆహారం అందిస్తున్నారు. మూడు రోజులపాటు బెల్లం చిక్కీ, మరో మూడు రోజుల పాటు రాగిజావ పంపిణీ చేస్తున్నారు. జావ ఎంతో రుచికరంగా ఉంది. సీఎం జగన్‌కు కృతజ్ఞతలు.
– వెన్నల జయశ్రీ మల్లిక, 8వ తరగతి, పందలపాక ఉన్నత పాఠశాల

చాలా మంచిది


విద్యార్థుల ఆరోగ్యం కోసం పౌష్టికాహారం ఇవ్వడం మంచిదే. ప్రభుత్వం పాఠశాలల్లో చాలామంది నిరుపేదలే ఉన్నారు. అలాంటి వారికి గోరుముద్దలో మంచి భోజనం, మూడు రోజులు బెల్లం చిక్కి, మరో మూడు రోజులు రాగిజావ ఇవ్వడం అభినందనీయం.
– గొలుగూరి నాగిరెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్, పందలపాక ఉన్నత పాఠశాల

వ్యాధుల నుంచి రక్షణ


రాగిజావలో ఆయిల్ శాతం ఉండదు. దీంతో కొలెస్ట్రాల్ చేరే అవకాశం లేదు. గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. విటమిన్ సీ, హిమోగ్లోబిన్ స్థాయిని పెంచుతుంది. ఎముకలు, దంత సంరక్షణకు ఉపయోగపడుతుంది. ఇందులో పోషకాలు, మినరల్స్ ఉండడం వల్ల అనేక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది.
– డాక్టర్ మల్లిడి కృష్ణారెడ్డి, సూరారెడ్డి నర్సింగ్‌హోమ్ అధినేత, పందలపాక

క్లుప్తంగా

విగ్రహాల ఏర్పాటుకు ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న వీరబాబు

సీతానగరం: సింగవరం బాదంచెట్టు కాలనీలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, డాక్టర్ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు దిమ్మలు కట్టి, వాటిపై విగ్రహాలను ఏర్పాటు చేయడానికి సీపీఐఎంఎల్ రాష్ట్ర నాయకుడు పలివెల వీరబాబు ఆర్థికసాయం అందించారు. ఈ మేరకు సోమవారం సర్పంచ్ సంగన చినపోశియ్య, గ్రామపెద్దలు సబ్బితి లక్ష్మణరావు, కోడెల్లి బాలయ్య, పెనుగుల రమేష్, భాస్కరరావు సమక్షంలో రూ.50 వేలు అందించారు. అలాగే సింగవరంలో ఇటీవల పాముకాటుకు గురై మృతి చెందిన చొక్కా శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సిద్దె నాగరాజు, నందమూరి చిట్టిస్వామి, పలివెల జ్యోతి పాల్గొన్నారు.

15న సర్వసభ్య సమావేశం

రాజానగరం: మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 15వ తేదీ ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నామని ఎంపీడీఓ బి.రామారావు తెలిపారు. ఎంపీపీ మండారపు సీతారత్నం అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో మండల అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించి, తీర్మానాలు చేస్తామన్నారు. సంబంధిత నివేదికలతో అధికారులందరూ హాజరు కావాలన్నారు.

672 మందికి వైద్య సేవలు

సీతానగరం: మండలంలోని రఘుదేవపురంలో సోమవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. సీతానగరం పీహెచ్‌సీ డాక్టర్ ఎస్.రాజు, డాక్టర్ మేఘన ఆధ్వర్యంలో 672 మందికి వైద్యసేవలందించారు. మంచంపై ఉన్న రోగుల ఇంటికి వెళ్లి వైద్యం చేశారు. స్కూల్, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, విద్యార్థులకు వైద్యపరీక్షలు జరిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు లక్ష్మి, సుధాకర్, ఎంఎల్‌హెచ్‌పీ లీజి, ఏఎన్‌ఎం రమణ, హెల్త్ అసిస్టెంట్ నందీశ్వరరావు, ఆశవర్కర్లు లక్ష్మి, లలిత పాల్గొన్నారు.

ప్రజలందరి ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం


కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

రాజానగరం: ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించాలనే ఆశయంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీపీ మండారపు సీతారత్నం అన్నారు. సూర్యారావుపేటలో సోమవారం నిర్వహించిన వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. 60 ఏళ్లు పైబడిన పేదలకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేయించడంతో పాటు ఉచితంగా కళ్లజోళ్లు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమం మండలంలోని ప్రతి గ్రామంలో ఈనెల 31 వరకు కొనసాగుతుందని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ టి.రవికుమార్, ఆప్తమాలిక్ ఆఫీసర్ ఎస్.ప్రసన్నకుమార్, సర్పంచ్ కె.ప్రసాద్, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఆకుల శ్రీను, ఈఓ మేకా ప్రసాద్, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గోగులమ్మ తీర్థం

రంగంపేట: పెదరాయవరంలో ఉన్న గోగులమ్మ తల్లి తీర్థమహోత్సవం ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు విశేష ఏర్పాట్లు చేశారు. ఉదయం అమ్మవారిని అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. చలివిడి, వడపప్పు, నైవేద్యం సమర్పించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గరగలను గ్రామంలో ఊరేగించారు. మ్యూజికల్ బ్యాండు, కోలాటం, కోయిన్రుత్యాలు, బాణసంచాల కాల్పులతో తీర్థం వైభవంగా జరిగింది.

నేడు జ్యోతిరావు పూలే, అంబేడ్కర్ విగ్రహాల ఆవిష్కరణ

పెదపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు మహాత్మా జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలను ఆవిష్కరించనున్నట్లు ఎంపీపీ కేతా తులసి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్‌సత్తి సూర్యనారాయణరెడ్డి, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ హాజరై విగ్రహాలను ఆవిష్కరిస్తారన్నారు.

13 మంది గైర్హాజరు

మధురపూడి: కోరుకొండ మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. సోమవారం జరిగిన లెక్కల పరీక్షను మండలంలో ఐదు కేంద్రాల్లో 1,208 మందికి గాను 1,195 మంది రాశారు. 13 మంది గైర్హాజయ్యారు. పరీక్షా కేంద్రాలను ఎంఈఓ కుశలవ దొర తనిఖీ చేశారు.

కేశాప్రగడ మృతికి సంతాపం


సంతాప సభలో మాట్లాడుతున్న చైతన్యరాజు

రాజానగరం: ఆధ్యాత్మికవేత్త కేశాప్రగడ సత్యనారాయణ భౌతికంగా దూరమైనా, ఆధ్యాత్మిక పరంగా అందరి హృదయాలలో చిరంజీవిగా నిలిచివుంటారని మాజీ ఎమ్మెల్సీ, చైతన్య విద్యాసంస్థల చైర్మన్ కేవీవీ సత్యనారాయణరాజు అన్నారు. దివాన్‌చెరువులో సోమవారం నిర్వహించిన కేశాప్రగడ సంస్మరణ సభలో చైతన్యరాజు మాటాడారు. కార్యక్రమంలో డాక్టర్ టీవీ నారాయణ, శలాక రఘునాథశర్మ, డీబీవీరాజు, మహదేవమణి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కల్పించాలి

అనపర్తి: న్యాయ విజ్ఞాన సదస్సుల్లో న్యాయవాదులు పాల్గొని చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి పి.చైతన్య పిలుపునిచ్చారు. అనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.వెంకటరామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన బార్ అసోసియేషన్ మొదటి జనరల్ కార్యవర్గ సమావేశంలో జడ్జి చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అనపర్తి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆమె అభినందించారు.

ఉప్పలూరి అభిమానుల సేవా కార్యక్రమాలు


స్వర్ణాంధ్ర ఆశ్రమంలో చీరలు పంపిణీ చేస్తున్న ఉప్పలూరి రాము

రాజమహేంద్రవరం రూరల్: వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, వెంకటనగరం మాజీ సర్పంచ్ ఉప్పులూరి వీర వెంకట సత్యనారాయణ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన అభిమానులు తొర్రేడు, వెంకటనగరం, రాజమహేంద్రవరంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొర్రేడులోని బాలాజీ టౌన్‌షిప్‌లో జరిగిన కార్యక్రమంలో ఉప్పులూరి రాము ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. వెంకటనగరం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లేఅవుట్ వద్ద ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. లాలాచెరువులోని స్వర్ణాంధ్ర ఆశ్రమంలో వృద్ధులకు దుస్తులు, నిత్యావసరాలు, జియోన్ పాఠశాలలో పిల్లలకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. తొర్రేడు సెంటర్‌లో ఉప్పలూరి చిత్రపటానికి అభిమానులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉప్పులూరి అభిమానులు, తొర్రేడు, వెంకటనగరం గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి


శహపురంలో ప్రభుత్వ పథకాలను మహిళలకు వివరిస్తున్న ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

పెదపూడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ ప్రభుత్వంలో గడప గడపకూ సంక్షేమ పథకాలు అందాయని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. శహపురం గ్రామంలో నాలుగో రోజు సోమవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకొని, ప్రభుత్వ నుంచి అందుతున్న లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా తులసి, జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాలయ వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు చందాళ్ల పార్వతీ, పార్టీ గ్రామ కన్వీనర్ చందాళ్ల వెంకటరమణ, సొసైటీ చైర్మన్ గాజంగి వెంకటరమణ, స్థానిక పార్టీ నాయకులు బుద్దాల శ్రీను, వనుం చినవెంకటరమణ, రాయుడు మురళీ,కోలా సూరివావు, బొల్లం రాంబీ, కరెడ్ల వీరబాబు, దాసరి సత్తి బాబు, కాశీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం పరిశీలన


వేండ్ర గ్రామ సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఈఓపీఆర్డీ హరికృష్ణ సత్యరెడ్డి

పెదపూడి: ఇంటి పన్నుతోపాటు వసూలు చేసిన గ్రంథాలయాల సెస్సును వెంటనే సంబంధిత ప్రధాన జిల్లా గ్రంథాలయానికి చెల్లించాలని గ్రామ సచివాలయాల కార్యదర్శులకు ఈఓపీఆర్డీ కె.హరికృష్ణ సత్యరెడ్డి ఆదేశించారు. వేండ్ర సచివాలయాన్ని ఆయన సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులు పరిశీలించి మాట్లాడుతూ రికార్డులు ఎప్పటికప్పుడు సక్రమంగా అమలు చేయాలన్నారు. వేసవి ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీరు ఎద్దడి లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎస్‌వీ స్వామి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రామాలయానికి రూ.పదివేలు వితరణ

మధురపూడి: కోరుకొండ శెట్టిబలిజ సామాజిక వర్గం పేటలోని కోదండ రామాలయం అభివృద్ధికి వైఎస్సార్ సీపీ యువజన విభాగం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఇన్‌చార్జి జక్కంపూడి గణేష్ రూ.10 వేలు అందజేశారు. ఆలయ కమిటీ కోరిక మేరకు ఆలయ అభివృద్ధి తదితర వాటికోసం ఈ సొమ్ము ఇచ్చారు. కోరుకొండ–1 ఎంపీటీసీ కాళ్ల వీరబాబు, తదితరులు రామాలయ కమిటీకి అందజేశారు.

వైద్య పరీక్షలు తప్పనిసరి

బిక్కవోలు: గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని కొంకుదురు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ విజయలక్ష్మీ అన్నారు. సోమవారం కొంకుదురు పీహెచ్‌సీ వద్ద ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ (పీఎంఎస్‌ఎంఏ) కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణులకు రక్త పరీక్షలు, సుగర్, బీపీ పరీక్షలు చేసి మందులు అందజేశారు.

సంక్షేమ పాలనపై ప్రజల సంతోషం

ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి


అనపర్తిలో లబ్ధిదారుని ఇంటికి స్టిక్కర్ అతికిస్తున్న ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై, పారదర్శక పాలనతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. సోమవారం అనపర్తి శాంతిపురంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వరుపుల సుబ్బారావుతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరు, ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం జగనన్నే మా భవిష్యత్తు, గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాల ద్వారా ప్రజా క్షేత్రంలోకి వెళుతున్న ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులకు ప్రజల నుంచి లభిస్తున్న స్పందన, ఆదరణ లభిస్తుందన్నారు. వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ ప్రజల ఇంటి ముంగిటకే ప్రభుత్వ పథకాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జనం మదిలో నిండి ఉన్నారని అన్నారు. అనంతరం లబ్ధిదారుల అనుమతితో ఇంటి గోడ, సెల్‌ఫోన్లపై జగన్‌మోహన్‌రెడ్డి ఫొటో ఉన్న స్టిక్కర్లు అతికించి వారితో టోల్‌ఫ్రీ నంబర్‌కు మిస్డ్ కాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, సర్పంచ్ వారా కుమారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర రెడ్డి, భట్రాజుల కార్పొరేషన్ డైరెక్టర్లు సత్తి రామకృష్ణారెడ్డి, షణ్ముఖి చిట్టిరాజు, వైస్ ఎంపీపీ కర్రి దాసు, జేసీఎస్ ఇన్‌చార్జి చిర్ల వీర్రాఘవరెడ్డి, పార్టీ గ్రామ కమిటీ కన్వీనర్ నల్లమిల్లి మురళీమోహనబాలకృష్ణారెడ్డి, ఎంపీటీసీలు తుమ్మా రాజేశ్వరి, బండారు శ్రీనివాసరావు, రావమరం సర్పంచ్ గిరడా గంగాభవాని, ఎంపీటీసీ నల్లమిల్లి భాగ్యలక్ష్మి, నూకల రాము, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉండేశ్వరపురంలో..

సీతానగరం: మండలంలోని ఉండేశ్వరపురంలో సర్పంచ్ మాకాల ఈశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ప్రారంభమైంది. సర్పంచ్‌తో పాటు ఎంపీటీసీ మట్టా వెంకట రమణ, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు స్థానికంగా ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. నాలుగేళ్లుగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలిపారు. బుక్‌లెట్‌లో ఉన్న ప్రశ్నలకు ప్రజల నుంచి జవాబులు రాబట్టి, మిస్డ్ కాల్ చేశారు. అనంతరం ఇంటి వద్ద, సెల్‌ఫోన్లకు మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లు అతికించారు. కాగా.. జగన్ పాలనపై ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు బొల్లాడి వెంకన్న, జునుపే జయబాబు, మట్టా దుర్గాప్రసాద్, గృహ సారథులు గుడెల్లి శ్రీనివాస్, మాకాల పెదకాపు, కారంకి కృష్ణ, గోసాల పాండురాజు, మేకూరి రుద్ర కుమారి, నాగోతు సురేష్ పాల్గొన్నారు.


ఉండేశ్వరపురంలో ఇంటికి స్టిక్కర్ అతికిస్తున్న సర్పంచ్ ఈశ్వరరావు


చంద్రేడులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సర్పంచ్ వెంకట పద్మావతి

రంగంపేట మండలంలో..

రంగంపేట: మండలంలోని పలు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం సోమవారం జోరుగా సాగింది. చంద్రేడు గ్రామంలో సర్పంచ్ జాస్తి వెంకట పద్మావతి, ఎంపీటీసీ కంటిపూడి శేషారత్నం ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ మేడిశెట్టి రవి శంకర్, వైఎస్సార్ సీపీ నాయకులు జాస్తి సత్తిబాబు, కంటిపూడి జెమ్మీ, దేవళ్ల వెంకట్రావు, వెంకటేష్, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మనందరి భవిష్యత్తు..

బిక్కవోలు: జగనన్న మనందరి భవిష్యత్ అని సర్పంచి సత్యంశెట్టి వెంకటరమణ అన్నారు. సోమవారం కాపవరం గ్రామంలోని జగనన్నేమా భవిషత్య – మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం పథకాల గురించి వివరించారు. స్టిక్కర్లను అంటించారు. ఎంపీటీసీ మార్నెళ్ల భీష్ముడు,వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ కన్వీనర్ కర్రి గంగారాజు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామంలోని ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఉత్సాహంగా..

మధురపూడి: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం కోరుకొండ మండలంలో ఉత్సాహంగా జరుగుతోంది. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు కలిసికట్టుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. నాలుగోరోజు సోమవారం బూరుగుపూడి, గాదరాడ, కాపవరం తదితర గ్రామాల్లో జరిగింది. ఈ సందర్భంగా ప్రజలందరూ జగన్ పాలనపై హర్షం వ్యక్తం చేశారు. స్టిక్కర్లకు ఇళ్లకు అతికించుకోవడంతో పాటు, 82960 82960 ఫోన్ నంబరుకు మిస్డ్‌కాల్స్ చేశారు. కార్యక్రమాల్లో వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యుడు కంటే వినయ్ తేజ, రైతు విభాగం నాయకులు తోరాట శ్రీను, వైఎస్సార్ సీపీ నాయకులు హరిబోలు చినబాబు, కడవల శివ, మేకా నెహ్రూ రాజు, పిట్టా కృష్ణ, ఏడిద పండు పాల్గొన్నారు.


బూరుగుపూడిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్న కన్వీనర్లు, గృహసారథులు

సీఎం జగన్ మళ్లీ రావాలి

అనపర్తి: రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో రామవరం పార్టీ నేతలు, కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని సంక్షేమానికి చిరునామాగా మార్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి అడ్రస్ కూడా ఉండదన్నారు. అవినీతికి తావులేని పాలన సాగిస్తున్న జగన్‌ను ప్రజలందరూ ఆశీర్వదించాలన్నారు. అంతకు ముందుగా రామవరం సర్పంచ్ గిరడా గంగాభవాని ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. సర్వే పుస్తకాలను అనపర్తి నియోజకవర్గ పరిశీలకులు వరుపుల సుబ్బారావుకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అనుసూరి సూర్యనారాయణ, సర్పంచ్ వారా కుమారి, మండల పార్టీ అధ్యక్షుడు సత్తి రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధికార ప్రతినిధి నల్లమిల్లి వెంకటరెడ్డి, సచివాలయ కన్వీనర్లు నల్లమిల్లి భాగ్యలక్ష్మి, మేడపాటి శ్రీనివాసరెడ్డి, నల్లమిల్లి సూర్రెడ్డి, గిరడా రాజు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో గ్రామస్వరాజ్యం

- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
- మల్లంపూడిలో గడపగడపకూ మన ప్రభుత్వం


మల్లంపూడిలో వృద్ధుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజానగరం: బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా సాకారం చేశారని స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. మండలంలోని మల్లంపూడిలో సోమవారం సాయంత్రం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు ఏ మేరకు ప్రయోజనం చేకూరిందో బుక్‌లెట్‌ల ద్వారా వివరించారు. సంక్షేమ పథకాలన్నీ సక్రమంగా అందుతున్నాయా, లేదా అని ఆరా తీశారు. ఏవిధమైన సమస్యలున్నా వెంటనే తనకు తెలియజేయాలన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లలో దోచుకోవడం, దాచుకోవడమే తప్ప ప్రజల గురించి గాని, గ్రామాభివృద్ధి గురించి గాని ఎవరూ పట్టించుకోలేదని విమర్శించారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత గడచిన నాలుగేళ్లలో ప్రతి గ్రామంలోను కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయన్నారు. దీనిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు రాబోయే ఎన్నికలలో తమ ఉనికి కోసం ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు, ఆరోపణలు చేస్తూ ప్రజలను ఏమార్చాలని చూస్తున్నాయన్నారు. సీఎం జగన్ మరోసారి అధికారంలోకి రావాలని, సంక్షేమ ఫలాలు కొనసాగాలనే ఆకాంక్షతో ప్రజలు ఉన్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వాసంశెట్టి పెదవెంకన్న, సర్పంచ్ ముప్పిరిశెట్టి నాగచక్రధర, ఎంపీటీసీ సభ్యురాలు మండెల్లి రామలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దూలం పెద్ద, మాజీ కన్వీనర్ మండారపు వీర్రాజు, కోకన్వీనర్ గండి నానిబాబు, నాయకులు గంగిశెట్టి సోమేశ్వరరావు, అనదాస సాయిరామ్ పాల్గొన్నారు.

550 మంది పాస్టర్లకు వస్త్రాల పంపిణీ


ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు ఆశీస్సులు అందజేస్తున్న పాస్టర్లు

రాజానగరం: చెడును, మరణాన్ని జయించి ఏసుక్రీస్తు పునరుత్థానం చెందిన ఈస్టర్ ఎంతో పవిత్రమైన పర్వదినమని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. స్థానిక జీఎస్ఎల్ వైద్య కళాశాల ప్రాంగణంలోని ఆడిటోరియంలో క్రైస్తవ మత బోధకులు, మత పెద్దలతో సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సమావేశానికి ఏపీ స్టేట్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ కె.ప్రతాప్‌సిన్హా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి సుమారు 550 పాస్టర్లు, మత పెద్దలకు నూతన వస్త్రాలు అందజేశారు. జెడ్పీటీసీ సభ్యులు వాసంశెట్టి పెద వెంకన్న, సీతానగరం ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, వైఎస్సార్‌సీపీ నాయకులు మండారపు వీర్రాజు, గంగిశెట్టి సోమేశ్వర్రావు, అడబాల చినబాబు, నానిబాబు, దుర్గారావు, వేమగిరి కృష్ణ, సుజీరాజు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ.
E.P.No.7/2021 in O.S.No.857/2013
Between :
[illegible] ...Decree Holder
And
[illegible] ...Judgement Debtor
To,
[illegible]